వుదయం | www.voodayam.com

గురుకుల కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కళాశాల ప్రిన్సిపల్ పి.సుధాకృష్ణ

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 21 (వుదయం జిల్లా ప్రతినిధి):

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ 2026 27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశానికి ఈనెల 6వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని హసన్ పర్తి గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పి.సుధాకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు సిఒఈ వృత్తి విద్యలు సైనిక కళాశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ,ఎంఈసి, సీఈసీ, హెచ్ఈసి మొదలైన గ్రూపులలో ప్రవేశం పొందవచ్చు అని తెలిపారు పూర్తి వివరాల కోసం సమీపంలోని గురుకుల కళాశాలలో సంప్రదించవచ్చని హసన్పర్తి ప్రిన్సిపల్ పి .సుధాకృష్ణ తెలిపారు.

దుర్గమ్మ దేవత కు ప్రత్యేక పూజలు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): మండలం మైలారం గ్రామం చక్రు తండా లో దుర్గమ్మ పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు చేసి, తండా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, నాయకులు పసునూరి శ్రీనివాస్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, బిక్షపతి, గుగులోత్ చందు నాయక్, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమ్మెకు టిఆర్పి పార్టీ పూర్తి మద్దతు.

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి.

టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్.

భూపాలపల్లి ఏప్రిల్ 21 వుదయం ప్రతినిధి.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా, టిఆర్పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా టిఆర్పి పార్టీ సమ్మెలో పాల్గొంటుందని తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా టిఆర్పి పార్టీ ఆర్టీసీ సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తుందని రవి పటేల్ స్పష్టం చేశారు.ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేంతవరకు భూపాలపల్లిలో ఒక్క బస్సు కూడా డిపోనుండి బయటకు వెళ్లనివ్వమని హెచ్చరించారు. కార్మికులు తమ కష్టంతో ఆర్టీసీని నిలబెట్టుకుంటున్నారని, వారి న్యాయమైన 32 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో, టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, మోటపోతుల సమ్మయ్య, కౌటం సురేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి ఉపయోగపడే సబ్సిడీ యంత్రాల పంపిణీ.

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డివిజన్ ఆత్మ చైర్మన్.

ఖానాపురం, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన వ్యవసాయానికి ఉపయోగపడే సబ్సిడీ యంత్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, డివిజన్ ఆత్మ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి సబ్సిడీ యంత్రాలను అర్హులైన రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ 2025 26 సంవత్సరానికి సంబంధించిన సబ్సిడీ యంత్రాలను మార్చి 15 తారీకు లోపు దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదుగురు రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు మంజూరు కాగా అట్టి యంత్రాలను మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలోని ముగ్గురు రైతులు దేవినేని వేణుగోపాల్ రావు, మర్రి ప్రభాకర్, బానోత్ వీరన్నలకు పంపిణీ చేసినట్లు తెలుపుతూ,

మిగిలిన రైతులకు త్వరలోనే పంపిణీ చేస్తామని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్అధ్యక్షుడు ఎస్ కె ముస్తఫా, ఏఈఓ అంకుశవాలి, జిల్లా మహిళా నాయకురాలు దేవినేని జ్యోతి, రంగు కుమారు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు ప్రారంభం.

అర్హులందరికీ ఇళ్లు కల్పిస్తాం ఎమ్మెల్యే నాగరాజు.

నాణ్యతతో గృహ నిర్మాణం, మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు కలెక్టర్ సత్య శారద ఆదేశం.

వరంగల్ స్టాపర్ వుదయం ప్రతినిధి ఏప్రిల్ 21.

వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మెరుగు రమ భర్త రాజల్ తో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడి వారి సంతృప్తిని తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. గృహాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, వరంగల్ ఆర్డీవో సుమ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ .

భూపాలపల్లి ఏప్రిల్ 21 వుదయం ప్రతినిధి.):

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25 తేదీన హన్మకొండ లోని చక్రవర్తి హాస్పటల్లో ఈ వ్యాధులకు చూడబడును తల, మేడ, నడుము & వెన్నుపూస, మోకాళ్ళ నొప్పులు, హెర్నియా, హైడ్రోసిల్, థైరాయిడ్, రొమ్ము గడ్డలు, అపెండిక్స్, డయాబెటిక్ ఫుట్ కేర్, కడుపునొప్పి, వెరికోస్,హర్షమొలలు, అనల్ ఫిషర్, గాల్ బ్లాడర్, వృక్కణాల వాపు, దీర్ఘ కాలిక పుండ్లు, ఈ అన్ని వ్యాధులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు మందులు కూడా ఉచితంగా ఇవ్వబడును అనారోగ్యంతో బాధపడే వారి కోసం మన చైర్మన్ అయిలి మారుతి భూపాలపల్లిలో 25/4/2026 శనివారం రోజున ఉదయం 9:30 కు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి వారందరిని ఉచితంగా హన్మకొండలోని చక్రవర్తి హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరుగుతుంది కావున రావాల్సిన వారు ఎవరైనా ఉంటే వారు 9014833921 ఈ నెంబర్ ని సంప్రదించగలరు అలాగే ఇతర ఏ జిల్లాల నుండైనా రావచ్చు

ఇతర జిల్లాల నుండి వచ్చేవారు డైరెక్ట్ గా హన్మకొండ చక్రవర్తి హాస్పిటల్ కు రావాలని తెలియజేశారు

2.30 లక్షల విరాళం ఇచ్చిన తుమ్మల సుభాషిని- తిరుమల్ రెడ్డి

ధర్మారం ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి దాతృత్వాన్ని చాటుకున్న దంపతులు

నడికూడ, ఏప్రిల్ 21 వుదయం ప్రతినిధి) :



నడికూడ మండలం ధర్మారం గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ఈ క్రమంలో ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్, ఒడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోలుకొండ సదానందం ప్రోత్సాహంతో ప్రముఖ దాతలు తుమ్మల సుభాషిని తిరుమల్ రెడ్డి దంపతులు ఆలయ నిర్మాణానికి రూ. 2,30,000/ (రెండు లక్షల ముప్పై వేల రూపాయల) భారీ విరాళాన్ని అందజేసి తమ దైవ భక్తిని, ఉదారతను చాటుకున్నారు.సేవా గుణంలో సాటిలేని దంపతులు : తుమ్మల సుభాషినితిరుమల్ రెడ్డి దంపతులు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సమాజ సేవలోనూ ముందుంటున్నారు.ఎందరో పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంలో సహాయం చేయడం, పేద యువతుల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం, గ్రామంలో జరిగే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం వంటి పనులతో వారు నిరంతరం ప్రజాభిమానాన్ని పొందుతున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఇంతటి భారీ ఆర్థిక సాయం అందించిన పుణ్య దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కత్తి మొగిలి, పిల్లల తిరుపతి, దూలం వెంకటేష్ గౌడ్, పల్లె వెంకన్న గౌడ్ ఉపసర్పంచ్)బాల్లే రఘుపతి (మాజీ సర్పంచ్) గ్రామస్తులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో జయశంకర్ సార్ పేరుతో యూనివర్సిటీని స్థాపించాలి

సిపిఐ ఎంఎల్ మారపల్లి మల్లేష్ డిమాండ్.

ఏప్రిల్ 21 భూపాలపల్లి వుదయం ప్రతినిధి):



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వి సి కె విముక్త చిరుతల పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా మారపల్లి మల్లేష్ ఆయనతో పాటు అక్కల బాబు యాదవ్ యు వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు బోయ సదానందం రాజమణి మహిళా నాయకురాలు పాల్గొన్నారు అనంతరం సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారేపల్లి మల్లేష్ వి .సి .కె యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో సమృద్ధిగా వనరులు ఉన్న వెనుకబడి పోతావుంది పాలకుల నిర్లక్ష్యం మూలంగా విద్య వైద్యం అందని ద్రాక్షలా మారింది భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి జిల్లాను పారిశ్రామికంగా బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవడంలో పాలకుల విఫలమయ్యారని ఆరోపిస్తున్నాను ఈ జిల్లాలో విద్యారంగానికి పెద్దపీట వేసి కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని నిరుపేద విద్యార్థుల కోసం పై చదువుల కోసం జయశంకర్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలని పాలకులను డిమాండ్ చేస్తా ఉన్నాం అదేవిధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు అనుకూలంగా స్టడీ సర్కిల్ ఎడ్యుకేషన్ హబ్బుగా ఏర్పాటు చేయాలని విద్యార్థులకు యువకులకు అందుబాటులో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం నేటి నుంచి యూనివర్సిటీ కోసం ఉచిత కోచింగ్ సెంటర్ల కోసం జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చేసేంతవరకు ప్రతిరోజు ఉద్యమాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాలో ఉన్న అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం విద్యార్థి యువతీ యువకుల నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని భూపాలపల్లి జిల్లాలో ఉన్న అధికారులకు జిల్లాలో ఉన్న పాలకులకు తెలియజేస్తున్నాం.

పున్నేలులో విజయోత్సాహం

సర్పంచ్ ఉస్మాన్ అలీ, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జిల్లా దయాకర్లకు ఘన సన్మానం

ఐనవోలు, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో రాజకీయ, సామాజిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామాభివృద్ధే ధ్యేయంగా భారీ మెజారిటీతో సర్పంచ్గా విజయం సాధించిన ఎస్.కె. ఉస్మాన్ అలీ, పున్నేలు గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా దయాకర్ లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు జిల్లా సతీష్, జిల్లా సంపత్ లు వారిని శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో నిరంతరం ముందుంటూ, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జిల్లా దయాకర్ ప్రత్యేక సహకారం అందిస్తూ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులందరి సహకారంతో, సమిష్టి కృషితో పున్నేలు అభివృద్ధికి బాటలు వేస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువతను ఐక్యం చేస్తూ ముందుకు సాగుతామని నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ధీమా వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది...

ఇప్పటికీ పల్లెల్లో కనిపిస్తున్న ప్రాచీన కళ

మహాదేవపూర్ ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

చింతల రామాయణం కళ నాటకాల ద్వారా ఇప్పటికీ పల్లెల్లో ప్రాచీన కళ కనిపిస్తుందని ఎడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిన్నమల్లయ్య,ఉపసర్పంచ్ చేకూర్తి శ్రీనివాస్ లు అన్నారు సోమవారం ఎడపల్లి గ్రామంలో చిరుతల రామాయణం కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుతల రామాయణం కళ నాటకాలు పలు గ్రామాల్లో ఆనవాయితీగా నడుస్తూనే ఉంటాయని దానిలో భాగంగానే ఎడపల్లి గ్రామంలో

చింతల రామాయణం నాటికలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కళ నాటకాల ద్వారా ప్రాచీన కళ తోపాటు గత చరిత్రపై అవగాహన కలుగుతుందని అన్నారు కళాకారులు వివిధ వేషధారణ చేసి, రామాయణ కథను చిరుతలతో నృత్యం చేస్తూ ప్రదర్శించడం కళాకారుల కల ప్రజలకు ఆకట్టుకున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో

గ్రామ పెద్దలు పర్వతం బుచ్చయ్య, కుమ్మరి బాపు, వార్డు సభ్యులు సోన్నారి శ్యామ్, దుర్గం మల్లయ్య, దుర్గం రాజయ్య, మాడిగ బక్కయ్య, సోన్నారి బక్కయ్య, గోగుల ఎర్రయ్య, సోన్నారి రాజకుమార్, గౌరె శివశంకర్,జీముడా సమ్మయ్య, పంతులు గోమాషా మల్లయ్య, దుర్గం కర్ణ స్వామి, చేకూర్తి రాజబాబు,మరియు రామాయణం భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

స్టీల్ ప్లేట్ల వినియోగం పర్యావరణ స్పృహకు నిదర్శనం

మహాదేవపూర్ ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

స్టీల్ ప్లేట్ల వినియోగం పర్యావరణ స్పృహ కు నిదర్శనమని ఉపాధ్యాయులు మడక మధు, ప్రభాకర్ రెడ్డి అన్నారు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మొదటి దశ జనగణన శిక్షణలో పాల్గొన్న శిక్షకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు మాణిక్యం శంకరయ్య కుమారుడు కీర్తి శేషులు శశికాంత్ జ్ఞాపకార్థం విరాళంగా అందించిన స్టీల్ ప్లేట్లను శిక్షకులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2027 జనాభా గణన మొదటి దశ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శిక్షకులకు భోజన సదుపాయంలో ప్లాస్టిక్ ప్లేట్లను పూర్తిగా నిషేధించి, స్టీల్ ప్లేట్లను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ ప్లేట్లు ఆరోగ్యానికి హానికరమని, వేడి అన్నం, కూర లాంటి వేడి పదార్థాలు ప్లాస్టిక్ ప్లేట్లలో వేస్తే, ప్లేట్ ఉపరితలం నుండి లక్షలాది సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు పాలీస్టైరీన్, పాలీప్రొపైలిన్ ,బిస్ఫినాల్, థాలేటులు వంటి విషపూరిత రసాయనాలు ఆహారంతో కలుసి శరీరంలోని హార్మోన్ల పనితీరును దెబ్బతీస్తాయి అన్నారు పురుషుల్లో ఆండ్రోజెన్లను తగ్గించి, సంతానోత్పత్తి సమస్యలు, గుండె జబ్బులు వచ్చే రిస్క్ ను పెంచుతాయి అన్నారు ప్లేట్లలోని మెలమైన్ విడుదలై మూత్రంలోకి వెళ్తుందని ఎక్కువ కాలం తక్కువ మోతాదులో తీసుకున్నా కిడ్నీలో రాళ్లు వచ్చి కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు ప్లాస్టిక్ నుండి వచ్చే మైక్రోప్లాస్టిక్స్, రసాయనాలు మానవ పేగు కణాలను విషపూరితంగా చేసి సెల్ మెంబ్రేన్ దెబ్బతీయడం,ప్లేట్ బ్యాంకు' ఏర్పాటు చేస్తున్నట్లు ఈ బ్యాంకులోకి సుమారు 2000 స్టీల్ ప్లేట్లు అందుబాటులోకి తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు వివరించారు.భవిష్యత్తులో గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా ఈ ప్లేట్ బ్యాంకు నుండే ప్లేట్లు తీసుకొని, కార్యక్రమం అనంతరం శుభ్రపరిచి తిరిగి బ్యాంకులో జమ చేయాలి అని సూచించారు.ఇంట్లో వాడే ప్లాస్టిక్ కవర్లను ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేస్తే నేల కాలుష్యాన్ని నివారించవచ్చుఅని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ హసీనాబానో ప్లేట్ బ్యాంకు ఏర్పాటుకు సర్పంచ్ రూ.5000/ విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ బిల్లా రఘునాథ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

అమరుల ఆశయ సాధన కోసం, సర్వోదయ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా కవిత అక్క పార్టీ ఏర్పాటు పోస్టర్ ఆవిష్కరణ చేసిన... దండు సుధాకర్.

పరకాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

పరకాల నియోజకవర్గంలో నడికూడ మండల కూడలిలో ఈ నెల 25 తేదీన శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క కొత్త రాజకీయ శక్తిగా పార్టీని పెట్టే సందర్భంగా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దండు సుధాకర్ మాట్లాడుతూ.. కవిత అక్క ఏర్పాటు చేసే పార్టీ పేద బడుగు బలహీన వర్గ ప్రజల మరియు ఎస్సీ ఎస్టీ బీసీ , మరియు మైనారిటీల ప్రజల బాగు కోసం ఉంటుంది అని అమరుల త్యాగం వల్ల ఏర్పడిన రాష్ట్రంలో వారి ఆశయాలను నెరవేర్చడానికి మరియు మహిళలకి, యువతి యువకులకు ప్రత్యేయక రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందు ఉంటుంది అని తెలియచేశారు. ఈ నెల 25 తేదీన సభ వేదిక మేడ్చల్ జిల్లా మునీరాబాద్, ఓ ఆర్ ఆర్ ఎగ్జట్ నెంబర్ 6 అద్వయ కన్వెన్షన్ లో కొత్త రాజకీయ శక్తిగా ఏర్పాటు చేస్తున్న ఈ సభకి ఉమ్మడి పరకాల నుండి వేలాదిగా సభను విజయవంతం చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జల్లురి రమేష్, చుక్క ప్రభాస్, మంతేపూర్ మధుకర్, చందు, సింహాద్రి, సుదయ్య, కొమురయ్య, పవన్ కవిత అక్క అభిమానులు అదికంగా పాల్గొన్నారు.

కలెక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అడ్మిన్ కమిటీ సమావేశం

వరంగల్ ఏప్రిల్ 21 వుదయం ప్రతినిధి.

సికెఎం, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నర్సంపేట (జి జి హెచ్ నర్సంపేట), జిల్లా ఆసుపత్రి వర్ధన్నపేట (డిసిహెచ్ఎస్ వర్ధన్నపేట)లకు సంబంధించిన అడ్మిన్ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించినారు. ఈ సమావేశానికి సంబంధిత ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, పరిపాలనా అధికారులు మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల పనితీరు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, సిబ్బంది కొరత, ఔషధాల లభ్యత తదితర అంశాలపై కలెక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం చేపట్టారు. ముఖ్యంగా అత్యవసర సేవలు,

ప్రసూతి సేవలు, ల్యాబ్ సదుపాయాలు, వైద్య పరికరాల పనితీరు పై అధికారులు చర్చించారు. అదనంగా, ఆసుపత్రులలో శుభ్రత నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులు, పేషెంట్లకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉన్న విభాగాల్లో వెంటనే నియామకాలు చేపట్టాలని,

అవసరమైన పరికరాలు మరియు ఔషధాల సరఫరా నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే, ప్రతి ఆసుపత్రిలో సేవల మెరుగుదల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను త్వరగా అమలు చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలని అధికారులు పేర్కొన్నారు.

నిర్దేశిత లక్ష్యాల మేరకు ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

పరకాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం నాగారం గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల వారోత్సవాల సందర్భంగా ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల హాజరు వివరాలకు సంబంధించిన మస్టర్ రోల్ను పరిశీలించి, ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూలీలు పని ప్రదేశానికి ఎప్పుడు వస్తున్నారు, ఎంతసేపు పనిచేస్తున్నారు అనే విషయాలపై కూడా విచారణ చేశారు. **కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**

నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనులకు హాజరైన కూలీలకు జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఓ స్వయంగా ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమాదేవి డీఆర్డీవో శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్ మండల పంచాయతీ అధికారి విమల ఏపీవో ఇందిర ఉప సర్పంచ్ రజనీకర్ పంచాయతీ కార్యదర్శి కిరణ్ టెక్నికల్ అసిస్టెంట్ సుమలత గ్రామ పాలకవర్గం ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం కోమల ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్

భూపాలపల్లి ఏప్రిల్ 21 (వుదయం విలేకరి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్, వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ను సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అలాగే స్టేషన్లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.